# కొమ్మలమధ్య చూపు

పెద్ద హుక్కా గొట్టంలా తేన్చేడు సోవులు. ఓ గరిటెడు చారూ, ఓ చుక్క మజ్జిగా కడుపులోకి వెళ్లడం గగనం అయిపోతోంది. గటగటా గ్లాసెడు మంచినీళ్లు తాగడానికి ఉంది గనకనా. నులక మంచం బాదం చెట్టు నీడలోకి లాగేడు సోవన్నశాస్త్రి. రెండు చేతులూ ఒళ్లో పెట్టుకుని నీరసంగా నేలచూస్తూ ఉండిపోయి కాసేపు, మెల్లగా నడుం వాల్చేడు. సోవులు భార్య లోపల్నించి దిండు తీసుకొచ్చి తలకింద పెట్టింది. దిండు ఉన్నట్టే లేదు. పాతిక విస్తరాకుల ఎత్తు కూడా లేదు.

పెద్ద నీరసంగా ఉంది. కణతలు చిన్న డప్పుల్లా కొట్టుకుంటున్నాయి. మరోసారి తేన్చేడు సోవులు. నిద్రకీ, నీరసానికీ కళ్లు మూతలు పడుతున్నాయి. బాదం చెట్టుమీద కాకి వాలి పెద్దగా అరిచింది. పని అయిపోగానే సోవులు మీద రెట్టవేసి వెళ్లిపోయింది. అప్పటికే అతను నిద్రపోయాడు.

నిద్రలో ఉన్న సోవుల్ని చూస్తే నిన్ననే ప్రాణం పోయినట్టున్నాడు. మోకాళ్లు దిగిన నీరుకావి సగం లుంగీ, అదే రంగు గుడ్డ బనీనూ, నాలుగు రోజుల్నించీ పెరుగుతున్న గడ్డం, పాత చర్మంతో చేసినట్టున్న ముఖం, కళ్లు లోతుకు పోవడంవల్ల మరీ పెద్దదైన ముక్కూ — సోవులు సగం గీసి ఒదిలేసిన రేఖా చిత్రంలా ఉంటాడు. ఇంచుమించు అరవై ఏళ్లుంటాయతనికి. జాతకం ప్రకారం సోవులు భార్యకి నలభై అయిదు. కానీ రెండు వందల సంవత్సరాలు జీవించి అలిసిపోయి, అరిగిపోయి, వెనక్కి వచ్చి నడివయసులో మళ్లీ జీవితం ప్రారంభించినట్టుంటుందామె. గుమ్మం దగ్గిర కూచుని బాదం ఆకులు కుదుతూ భర్తవేపు చూసిందామె. కుట్టడం ఆపి తదేకంగా ఓసారి సోవుల్నే చూస్తూ ఉండిపోయింది. సోవుల్లో చలనం లేదు. గుండె గుభేలుమని, సగం కుట్టిన ఆకు పక్కన పడేసి ఒక్క గంతులో మంచం పక్కకి ఒచ్చి నిలబడింది.

''ఏవండీ''

సోవులు మొహం మీదికి ఒంగి పిలిచిందామె. సమాధానం లేదు. రెండోసారి పిలుపుకి సగం తెరిచిన నోరుమూస్తూ, నిద్ర కళ్లు ఒకసారి తెరిచి మళ్లీ మూసుకున్నాడు, సోవులు చేతి మీద చెయ్యివేసి చూసిందామె. వెచ్చగా ఉంది.

గత కొన్ని నెలలుగా సుస్తీగా ఉంటున్నాడు సోవులు. అన్నం అరగదు. దూరం నడవలేదు. మళ్లీ ఆకు చేతిలోకి తీసుకుందామె. మధ్యాహ్నం పన్నెండు దాటింది. సోవులు ఆఖరి కూతురు స్కూల్నించి ఒచ్చింది. గోలెంలో నీళ్లు తీసుకుని కాళ్లు కడుక్కుంటూ, 'అన్నం పెట్టవే' అంది.

కొంత చెక్కా, మట్టీ, ఓ వరస ఇటుకలతో వేసిన ఇల్లు అది. ఒకటే గది. ముందు నాలుగంగుళాలఖాళీస్థలం. తాటాకు దడి సోవుల్ని పూర్తిగా వీధిలో పడెయ్యకుండా బలహీనంగా నిలబెడుతోంది. ఎడం పక్కగా సోవులు జీవితంతో సంబంధం లేకుండా పచ్చగా ఎదిగిపోయింది బాదం చెట్టు. రోడ్డు మీంచి చూస్తే సోవులు ఇల్లు నల్లకంతలా ఉంటుంది. ఓ పక్కన వడ్రంగి తాతాలు, కొన్ని చాకళ్ల ఇళ్లూ, గోదావరి గట్టు కింద ఎదిగిన కుక్కగొడుగు కొంపల్లో ఒకటి సోవుల్ది. మట్టిగోడ మీద సున్నం మిగిలిన కొద్దిభాగాల్లో 'ఏబీసీడీలూ', ఏదో సినిమా పేరూ బొగ్గుతో రాసింది సోవులు కూతురు. ('సినేవా కంపెనీలో జేరతావా ఏవే')

సోవన్నశాస్త్రి పౌరోహిత్యానికి భోక్తగా మాత్రమే న్యాయం చేశాడు. సన్నగా పల్చగా ఉండే అతని అరచెయ్యి ఆకు దోనెలా పావుకేజీ నెయ్యి పడుతుంది. సోవులు జఠరాగ్ని అతని దారిద్ర్యం అంత తీవ్రంగా ఉండేది. అతని కిద్దరు పిల్లలు. ఇద్దరూ ఆడపిల్లలే. ('దరిద్రవే బాబూ— మాలక్ష్మివని నీ బాబు నా కొంప ముంచేడు') రెండోది ఎనిమిది, పదేళ్ల పిల్ల. పెద్దమ్మాయికి పద్దెనిమిది వెడుతుంది.

అందంగా కాకపోయినా దారిద్ర్యం కూడా జయించలేని ఆకర్షణ ఉండే దామెలో. బాదం చెట్టులాటిది. పొరుగింటి వడ్రంగి కొడుకుతో లేచిపోయి రేపు ఏప్రిల్ కి ఏడాది అవుతుంది. చేతికి అందొచ్చిన కొడుకు కాకుండా పోయినందుకు తాతాలు ఆర్యుల దగ్గిర్నించీ 'బేమర్లం' దర్నీ సకల బూతులూ తిట్టేడు. వీధులో సోవులు కనిపించినప్పుడల్లా 'థూ' అని ఉమ్ముతూంటాడు. బాదం చెట్టుకింద పడుకున్నప్పుడల్లా దడి అవతలనించి తాతాలు తిట్లు ఇంట్లో కొచ్చి పడుతూంటాయి. ఆమె వింటూనే ఉంటుంది.

సాయంత్రం ఆరైంది. ఉతికిన నీరు కావి పంచెకట్టుకుని, మంచం మీద కూచుని ఖాళీ నోరు చప్పరిస్తూ కూచున్నాడు సోవులు. దడి అవతల సైకిలు బెల్లు వినిపించింది.

''బావా''

సైకిలు స్టాండువేసి సత్యంగారు లోపలి కొచ్చేరు. తెల్లటి పంచె, పిక్కలదాకా ఎగగట్టి తెల్లపొట్టి చేతుల చొక్కాతో ఎర్రగా సగం కోసిన కందలా ఉంటాడాయన. మంచం మీద కూచుంటూ అన్నాడు.

''ఎలా ఉన్నావు బావా?''





''ఇందాకా నిద్దట్లో సుబ్రమణ్యం కల్లోకొచ్చేడు.''

''కలిసి స్కూలుకి ఏడిశాం గదా. సరేలే రుణం తీర్చుకోనీ.'' జబ్బ పట్టుకుని లేవదీస్తూ అన్నాడాయన.

''పూర్వజన్మలో వాకో కొమ్ముకాసి ఉంటావు బావా. ఇలా తీర్చుకుంటున్నాను.'' తడిక తోసుకుని ఇద్దరూ రోడ్డు మీది కొచ్చేరు.

సోవుల్ని సైకి లెక్కించుకుని బయల్దేరేదు సత్యంగారు. రోజా పలకరించి వెళ్లడం, వారానికి మూడుసార్లు డాక్టర్ల దగ్గరికి తీసికెళ్లడం సత్యంగారి బాధ్యత అయిపోయింది. డాక్టరుగారింట్లో చాలా ఏళ్లుగా సత్యం బ్రహ్మగారు మందులూ, మాకులూ కానీ ఖర్చు లేకుండా వైద్యం జరుగుతోంది.

వలుగురైదుగురు పేషంట్లని చూసిం తరవాత పిలిచేరు డాక్టరుగారు.

''నమస్కారం డాక్టర్గారూ.''

''కూచోండి.''

సోవుల్ని పక్కనే స్టూలు మీద కూచో పెట్టుకుని జ్వరం చూసి నాడి చూశాడు. టేబులు మీద పరిచిన నీలపుగాజు చల్లగా ఉంది. దానికింద పెద్ద ఏపిల్ పండున్న టానిక్ బొమ్మ. నిశ్శబ్దంగా చుట్టుకొని స్టెతస్కోప్. చేతిలో పెన్ను ఆడిస్తూ సత్యంగారితో అన్నాడు డాక్టరు.

''ఆయన్నొకసారి బయట కూచోమనండి.''

''బావా, ఒక్క క్షణం''

సోవులు లేచి వెళ్లి తలుపు పక్కన బెంచీ మీద కూచున్నాడు.

''సత్యంగారూ, రిపోర్ట్సు వచ్చి వారం అయింది. అయితే సెకండ్ ఒపీనియన్ గురించి ఆగేను. నేను అనుకున్నదే కరెక్ట్. మరి మీరు ఆయనతో చెప్పడం మంచిదనిపిస్తే మీ ఇష్టం.''

సత్యంగారికి గొంతులో పేపర్ వెయిట్ పడ్డట్టయింది. తలూపేడాయన.

''ఊ.. సత్యంగారూ; ఆయన పని అయిపోయింది. ఈ మందులు పెద్ద పనిచెయ్యవు. అయినా పట్టుకెళ్లండి. మహా అయితే రెండు నెల్లు.''

దడి దగ్గిర సైకిలు దిగి బ్రికీనీడలో ఇద్దరూ నుంచున్నారు. మాత్రల పీసా సోవులు చేతిలో పెట్టి గొంతు సవరించుకున్నాడు సత్యం.

''మాత్ర వేసుకో బావా. రేపు కలుస్తాను.''

''సరేలేవోయి. ఏవంటాడు?''

''ఆ ఏవంటాడు? మందులు ఖరీదైనవి వాడాలి ఎలా గంటాడు. సరే. ఏదో ఆయనే చేస్తాళ్లే. ఆతగాడికి అన్నప్రాశన చేయించింది నేనే.''

సోవులు చీకట్లో నవ్వేడు. తల ఊపి లోపలికి వెళ్లిపోయాడు. క్షణం అతన్నే చూస్తూ నిలబడి సత్యం సైకిలెక్కేడు.

రాత్రి భోజనం అయిందనిపించి, నడుం వాల్చగానే నిద్రపట్టేసింది సోవులుకి. కళ్లు

తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి

మూతబడుతూండగా సత్యం జ్ఞాపకం ఒచ్చేడు. రెండు నెలలు! బావ ఎంత మంచివాడు! ఇస్కూలు చదువు లిద్దరికీ అబ్బలేదు. వాడికి నాలుగు మం(త్రం ముక్కలొచ్చేయి. తన కదీ లేదు. (ప్రారబ్ధం. రెండు నెలలు!

సోవుల్ని రోజూ డాక్టరు దగ్గిరికి తీసుకెళ్తున్నాడు సత్యం. సోవులికి బాగా అన్నహితవు తగ్గిపోయింది. ఎండిన కొబ్బరాకులా ఉన్నా గోదావరి గట్టు కెళ్లడం మానలేదు.

పదిహేను రోజులు గడిచిపోయాయి.

బాగా చీకటి పడిపోయింది. సత్యం ఊళ్లో లేడు. మార్కండేయస్వామి గుడికెళ్లి గోదావరి గట్టు మీద కూచున్నాడు సోవులు. ('అందరూ ఏవై పోయారో')

కొవ్వూరు నుంచి శబ్దం చేస్తూ వల్లటి రైలొస్తోంది.

"సోవులుగారేనా!"

వెంటనే పోల్చుకోలేదు సోవులు.

"నేను సూర్యాన్ని. సు(బమణ్యంగారి గుమాస్తా."

"నువ్వా! గుర్తు పట్టలే."

"ఇంటి కెళ్లేను. సుస్తీగా ఉందిటగా? ఓసారి అబ్బాయిగారికి కనిపించక పోయావా! అయ్యగా రున్నట్టుండ దనుకో. ఊ... ఏటి జరవా!"

"ఆ ఏవీ లేదు. ఓ వారం మూలబడేసింది. ఇప్పుడేం లేదు."

సిగరెట్టు వెలిగించేడు సూర్యనారాయణ.

"రేపు అయగారి సంవత్సరీకాలు గుర్తు లేదేటి?"

రైలు బాగా దగ్గిరికొచ్చి సోవులు చెవులు హోరెత్తిపోయాయి. అవును, సు(బమణ్యం వెళ్లిపోయి ఏడాది.

సరే. పనుంది. అసలు నువ్వేనా దొరుకుతావో లేదో అని వ(ర్రీ పడిపోయాను. రేపు పర(బమ్మశా(స్త్రిగారింటో ఏదో ఉందిట. అందరూ అక్కడికే పోతున్నారు. మరి నీకు తప్పదు. రాగలవా?"

సిగరెట్టు గోదావరిలో పారేసి సైకిలెక్కేడు గుమాస్తా. ఎందుకు రాలేదు? రెండు నెలల్లో ఈ ఒక్క రుణం ఇలాగే తీర్చుకోగలడు. సత్యం, తనూ, సు(బమణ్యం కలిసి చదువుకున్నారు. చి(త్రం, ముగ్గురికీ చదువు లబ్బలేదు. కాకపోతే సు(బమణ్యం లక్షాధికారి. ఎన్నిసార్లు ఆదుకోలేదు? ('కలిసి స్కూలికెళ్లేం గాదేటి! ఏ(టూ?') ఏడాది ముందు వెళ్లిపోయాడు. సోవులికి అకారణంగా కళ్లు చెమర్చేయి. బియ్యం, పప్పూ ఎన్నిసార్లు పంపేడు కాదు! సు(బమణ్యం (ప్రసాదం విషం ఎలా అవుతుంది! సత్యం ఉంటే పర(బమ్మశా(స్త్రిగారి కబురు తెలిసేది. అందుకే ఒక్కరూ కనిపించడం లేదు... తిడితే తిట్టేడు బావ. కాకపోతే ఓ నెల ముందు. గోదావరి నల్లగా ఉంది. పాత (బిడ్జి నల్లగా ఉంది. లేని ఓపిక తెచ్చుకుని లేచేడు సోవులు. ('నా మనవరాలూ, పెరుగుగార్లూ, రెండే నయ్యా నా (ప్రాణం సోవులూ') సు(బమణ్యం (ప్రసాదం తినకపోతే పాపం చుట్టుకుంటుంది.

"అవ్వ!! ఎక్కడికీ చెంగు చెంగున!"

గుమ్మం దగ్గిర నిర్ఘాంతపోయి అడిగింది సోవులు భార్య.

'ఇప్పుడే వస్తాలే. వెధవ అపశకునమ్మాటలు.'

'మతోయిందా ఏవన్నా!... అయ్యో. వినిపించుకోడేం! ఇదో.' ఊతంగా క(ర్ర తీసుకుని బయులుదేరేడు సోవులు. పదడుగులు వెయ్యగానే నుదుటి మీద వీభూది చెమటకి కరగడం మొదలైంది. అక్కడ దిగ్గానే రిక్షాకి డబ్బులిచ్చి పంపేశాడు సూర్యనారాయణ.

భోజనాలు వడ్డించారు. ఔపోశన పట్టగానే కడుపులో సుడిగాలిలా తిప్పింది సోవులికి. క్షణం కళ్లు మూసుకుని విస్తరికేసి చూశాడు. ఆకు కళకళ్లాడిపోతోంది. సు(బమణ్యానికి కిష్టవైన పదార్థాలతో ఘుమఘుమలాడిపోతోంది.

నేతికి చెయ్యి జాపేడు సోవులు. తను చెయ్యి చాపకుండానే చేతిలో పదీ అయిదూ పెట్టేవాడు సు(బమణ్యం. హఠాత్తుగా సోవులు కడుపులో, ఆరిపోతున్న చిదుకులు గాలికి ఒక్కసారి వెలిగినట్టు, ఆకలి అంటుకుంది. ఒణికే చేత్తో భోజనం కానిచ్చి లే‌... కడుపు పెరుగు గారెల సంపీ అయిపోయింది.

అరుగుమీద గోడకి చార్లబడ్డాడు సోవులు. తల తిరుగుతోంది. చెవుల్లో హోరు. రొప్పుతూ కళ్లు తెరిచేడు. సు(బమణ్యం కొడుకు, చేతిలో ఆకులూ, దక్షిణా పెట్టేడు. కిటికీలోంచి, హాల్లో గోడకి వేలాడదీసిన సు(బహ్మణ్యం ఫోటోకి దణ్ణం పెడుతూ అన్నాడు సోవులు.

"నేనూ, అతనూ కలిసి ఇస్కూలి కెళ్లే వాళ్లం," తలుపు అవతల నుంచీ సు(బమణ్యం కోడలు అంది.

"సరే. మరో అయిదు కావాలేమో ఇవ్వండి." ఇంటికి తిరుగుముఖం పట్టేడు సోవులు. నడుస్తున్నాడో తేలిపోతున్నాడో తెలీడం లేదతనికి. అతని వెనక, కొత్త (బిడ్జి మీద పెద్ద శబ్దంతో రైలొస్తోంది. శబ్దం లీలగా వినబడుతోందతనికి. చెమటతో ఒళ్లు ముద్దయిపోయింది. ఉండుండి కళ్లు చీకట్లు పడుతున్నాయి.

తడిక తోసుకుని, క(ర్ర అవతల పారేసి, కాళ్లు కడుక్కునే ఓపిక లేక, మంచం వాల్చుకుని బాదం చెట్టు కింద పడుకున్నాడు సోవులు. గడప మీద తల పెట్టుకుని ని(ద్రపోతోంది అతని భార్య. తడిక శబ్దానిక్కూడా ఆమెకు మెలకువ రాలేదు.

ఆమెకి మెలకువ వచ్చేసరికి నాలుగైంది. ని(ద్ర కళ్లతో భర్తను చూసిందామె. ఒక చెయ్యి కడుపుకి అడ్డంగా వేసుకుని, ఒక మోకాలు కొద్దిగా ముడిచి, సగం నోరు తెరిచి పడుకున్నాడు సోవులు. అతన్ని చూడగానే మనసు కుదటబడిందామెకి. ('ఈ ఎండ్లో, ఇదేం పాపకర్మం...')

'ఎప్పుడొచ్చేరు! ఏం లేపగూడదూ?'

మంచం దగ్గిరికి వెళ్లి పిలిచిందామె. అతని కళ్లు తెరిచే ఉన్నాయి. ఇవాళ నాలుగైదుసార్లు పిలిచినా సోవులు మేలుకోలేదు.

అతని చూపులు బాదం కొమ్మల మధ్య చీకట్లో ఉండిపోయాయి.

